కోరుట్ల: ఉధృతంగా ప్రవహిస్తున్న కోరుట్ల పూల్ వాగు

కొడిమ్యాల: కోనాపూర్ వద్ద వాగును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యం, అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి

జగిత్యాల కలెక్టరేట్: పోలీసు అధికారులకు సూచనలు చేస్తున్న ఎస్పీ అశోక్ కుమార్

వానొచ్చె.. వరదొచ్చె

- జిల్లాలో మత్తడి దుంకిన చెరువులు, కుంటలు
- వివిధ గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- సహాయక చర్యల్లో నిమగ్నమైన అధికార యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా ఆదివారం భారీ వర్షంతో జనజీవనం అతలాకుతలం అయింది. చెరువులు, కుంటలు వరద నీటితో మత్తడి దుంకుతుండడంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పంటపొలాలు నీటమునిగాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అధికారులు సహాయక చర్యలు చేపట్టడంతోపాటు భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కోరుట్ల, సెప్టెంబర్ 1: పట్టణంలోని ప్రకాశం రోడ్డు, ఝాన్సీరోడ్డు కాలనీ, ఆదర్శనగర్, ముత్యాలవాడ, గోవిందగిరి, బిలాల్‌పుర, అంబేద్కర్‌నగర్, గంగంపేట, పద్మపురి కాలనీల్లో రహదారులు, ఇండ్ల పరిసరాల్లో, ఖాళీ స్థలాల్లో మోకాలి లోతు నీళ్లు నిలిచిపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాలను మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పరిశీలించి, ప్రజలను అప్రమత్తం చేశారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లల్లో నివసిస్తున్న వారిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ముందు జాగ్రత్త చర్యగా కట్కం సంగయ్య, వాసవి కల్యాణ భవనంలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ తిరుపతి తెలిపారు.

సారంగాపూర్, సెప్టెంబర్ 1: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని చెరువులు, కుంటలు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్ట్, అరగుండాల ప్రాజెక్ట్‌లోకి వరద నీరు వచ్చి చేరింది. లచ్చక్కపేటలోని బాబా హోటల్‌తో పాటు ఆరు ఇండ్లల్లోకి వరద నీరు చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. గోదావరి తీరప్రాంత గ్రామాల్లో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, ఇతర శాఖల అధికారులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. బీర్‌పూర్ మండలం కమ్మునూర్ గోదావరి వద్ద వరద ప్రవాహం పెరుగుతున్నది. గోదావరి తీర ప్రాంత ప్రజలను మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు అప్రమత్తం చేశారు. అలాగే, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో తహసీల్దార్లు రమేశ్, శ్రీనివాస్ సిబ్బందితో కలిసి పర్యటించారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తహసీల్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. సారంగాపూర్ మండల కంట్రోల్ రూమ్ టోల్‌ఫ్రీ నంబర్ 93914 54026, వాట్సాప్ నంబర్ 99124 30202, బీర్‌పూర్ మండల కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 99480 21152, 99893 23652 (రాత్రి 8 నుంచి ఉదయం 8 గంటల వరకు), 91543 93962, 91772 51454 (ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు)లో సంప్రదించాలని అధికారులు కోరారు.

రాయికల్: మండల కేంద్రంలో చెరువును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

పెరిగిన గోదావరి వరద ఉధృతి..

ధర్మపురి, సెప్టెంబర్ 1: కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదలడంతో ధర్మపురి వద్ద గోదావరి వరద ఉధృతి పెరిగింది. ధర్మపురి వద్ద పుష్కరఘాట్లను ఆనుకొని గోదావరి ప్రవహించింది. స్నానాలకు వచ్చిన భక్తులు లోతుప్రాంతాలకు వెళ్లకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తం చేశారు. అలాగే, గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను కూడా అప్రమత్తపరిచారు.

పెగడపల్లి, సెప్టెంబర్ 1: పెగడపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాల, విద్యుత్ ఉప కేంద్రం వద్ద లో లెవల్ కల్వర్టుపై నుంచి వరద నీరు వెళ్తుండడంతో రాక పోకలు నిలిచిపోయాయి. అలాగే, శాలపల్లి-అగ్గిమల్ల, శాలపల్లి-కొస్నపల్లి గ్రామాల మధ్య లో-లెవల్ కల్వర్టులు మునిగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మక్క చేలు నేల కొరుగగా, పత్తిలో నీళ్లు నిలిచి దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 1: అనంతారం బ్రిడ్జి వద్ద వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు నిలిచిపోయాయి. అర్బన్ మండంలోని చెరువులు మత్తడి దుంకుతున్నాయి.

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 1: కల్లూరు శివారులోని వాగు వంతెనపై నుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోగా, తహసీల్దార్ చిట్యాల కిషన్ పరిశీలించారు. గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇండ్లల్లో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఆర్ఐ రాజేందర్‌రావు, కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.

కథలాపూర్, సెప్టెంబర్ 1: మండలంలోని ఇప్పపెల్లి గ్రామ శివారులో ఒర్రె ఉధృతంగా పారడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పోతారం, తాండ్ర్యాల గ్రామాల శివారులో వాగులు ఉధృతంగా పారడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. కథలాపూర్‌లో మోడల్‌స్కూల్, విద్యుత్ సబ్‌స్టేషన్‌కు వెళ్లే రోడ్లు జలమయమయ్యాయి. ఆయా గ్రామాల్లో ఎస్ఐ నవీన్‌కుమార్ పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. రోడ్డుపై విరిగి పడిన చెట్లను తొలగించారు. గంభీర్‌పూర్, కలికోట, భూషణరావుపేట గ్రామాల్లో పలు ఇండ్లల్లోకి వర్షపు నీరు రావడంతో సామగ్రి తడిసింది.

మల్లాపూర్, సెప్టెంబర్ 1: మండలంలోని చెరువులు, కుంటలు నిండి పొంగిపొర్లుతున్నాయి. గ్రామాల్లోని చెరువులను ఆర్ఐ సురేశ్ కుమార్ పరిశీలించారు. మండల వ్యాప్తంగా సుమారు 4.4 సెంటి మీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో పురుషోత్తం తెలిపారు.

మల్యాల, సెప్టెంబర్ 1: మండలంలోని నూకపల్లి, ఓగులాపూర్‌లో వరద నీరు ఇండ్లల్లోకి రావడంతో అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి పరిశీలించారు. మల్యాల-పెగడపల్లి రహదారి పైకి వరద నీరు రావడంతో ఎస్ఐ నరేశ్ ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో కాలువ తీసి రాకపోకలు పునరుద్ధరించారు. అలాగే, నూకపల్లి-రామన్నపేట రహదారిపై నుంచి వరద నీరు ప్రవహించడంతో జేసీబీ సహాయంతో వరదకాలువలోకి వెళ్లేలా గండి కొట్టించారు. గొల్లపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయ సమీపంలోకి వరదనీరు రావడంతో పరిస్థితిని ఎంపీడీవో స్వాతి పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మునీందర్, ఆర్ఐ తిరుపతి, ఎంపీవో ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్: ఏఎస్సార్ తండా లో-లెవల్ కల్వర్టు పైనుంచి ప్రవహిస్తున్న వరద నీరు

కోరుట్ల రూరల్: జోగిన్‌పల్లిలో మత్తడి దుంకుతున్న పెద్ద చెరువు

మేడిపల్లి, సెప్టెంబర్ 1: మేడిపల్లి, బీమారం మండలాల్లోని చెరువులు నిండి మత్తడి దుంకుతున్నాయి. కొండాపూర్-కాచారం వెళ్లే దారిలో ఊరచెరువు అలుగు పారడంతో రాకపోకలు నిలిచిపోయాయి. బీమారం నుంచి దేశాయిపేటకు వెళ్లే దారిలో నల్లవాగు వద్ద రోడ్డుకు గండి పడింది. లింగంపేట గ్రామంలో నల్లారికుంట మత్తడి దుంకింది.

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 1: మండలంలోని ఏఎస్సార్ తండా వద్ద లో-లెవల్ కల్వర్టుపై నుంచి వరద నీరు ప్రవహించడంతో ఏఎస్సార్ తండాకు రంగారావుపేట, మెట్లచిట్టాపూర్ నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. వెల్లుల్ల-మాసాయిపేట రోడ్డు పై నుంచి వరద నీరు ప్రవహించడంతో అధికారులు ఇరు గ్రామాల మధ్య రాకపోకలను నిలిపివేశారు. ఆత్మకూర్ పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. జగ్గసాగర్ శివారులోని మాన్పూరువాగు వద్ద గల వరదకాలువ గేట్లు తెరవడంతో కొండ్రికర్ల, పెద్దాపూర్ పెద్దవాగు ఉధృతి పెరిగింది. దీంతో కొండ్రికర్ల-కోనరావుపేట, పెద్దాపూర్-రామారావుపల్లె గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కాగా, ఏఎస్సార్ తండా లో-లెవల్ కల్వర్టు, మాన్పూరువాగు వద్ద వరద కాలువను ఆర్డీవో శ్రీనివాస్ పరిశీలించారు.

కొడిమ్యాల, సెప్టెంబర్ 1: మండలంలోని కోనాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో ఒర్రె ఉప్పొంగి ప్రవహించగా రాకపోకలు నిలిచిపోయాయి. తిర్మలాపూర్ వెళ్లే దారిలో సంద్రల్లపల్లి బ్రిడ్జిపై నుంచి వరద నీరు ఉప్పొంగి ప్రవహించగా కోతకు గురైంది. అధికారులు రాకపోకలను నిలిపివేశారు. గంగారాంతాండ గ్రామానికి వెళ్లే దారిలో ఒర్రె ఉప్పొంగి ప్రవహిస్తుండగా రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పోతారం చెరువు మత్తడి దుంకుతున్నది. పూడూర్ శివారులోని బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తున్నది. గంగారాంతాండలో 11 కేవీ స్తంభం పొలంలో పడడంతో గ్రామస్తుల సహకారంతో పైకి ఎత్తి విద్యుత్‌ను పునరుద్ధరించారు. కోనాపూర్, తిర్మలాపూర్ వాగుల్లో వరద ఉధృతిని అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ట్రాక్టర్‌పై కోనాపూర్ గ్రామంలోని అవతలి ఒడ్డుకు వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజమణి, ఎంపీడీవో స్వరూప, ఎంపీవో వాసవి, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, నాయకులు చిలువేరి నారాయణగౌడ్, గడ్డం జీవన్‌రెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్, సెప్టెంబర్ 1: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ రాంబాబు సూచించారు. మండలంలోని మైతాపూర్, రాయికల్, ఇటిక్యాల, మూటపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాలను ఆయన పరిశీలించారు. రాయికల్ పెద్ద చెరువు పరిస్థితిని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. మహితాపూర్ నుంచి అయోధ్యకు వెళ్లే బైపాస్ కల్వర్టు వద్ద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు వెళ్లవద్దన్నారు. రాయికల్ నుంచి కోరుట్ల వెళ్లే రోడ్డు, రాయికల్ నుంచి ఇటిక్యాల వెళ్లే రోడ్డు, భూపతిపూర్ ఎక్స్ రోడ్డు నుంచి మూటపల్లి వెళ్లే రోడ్డు, రాయికల్ నుంచి సింగరావుపేట వెళ్లే రోడ్లను మూసి వేశారు. ఆయన వెంట తహసీల్దార్ ఎండీ ఖయ్యూమ్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పీఆర్ ఏఈ ప్రసాద్, అధికారులు తదితరులున్నారు.

వర్షాల నేపథ్యంలో పటిష్ట రక్షణ చర్యలు

జగిత్యాల కలెక్టరేట్, సెప్టెంబర్ 1: వర్షాలు కురుస్తున్నందున జిల్లాలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను ఆదివారం ఆయన పరిశీలించి, రక్షణ చర్యల గురించి పోలీసు అధికారులకు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వర్షాల నేపథ్యంలో వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలన్నారు. వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా ప్రజలు నదులు, కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దని, చెరువుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దన్నారు.

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 1: జిల్లాలో ఆదివారం ఉదయం 8.30 నుంచి రాత్రి 7 గంటల వరకు అత్యధికంగా ధర్మపురి మండలం నేరెళ్లలో 109.0 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా, జగిత్యాల రూరల్ మండల పొలాసలో 91.8, రాయికల్ మండలం అల్లీపూర్‌లో 91.5, మేడిపల్లి మండలంలో 88.3, ధర్మపురి మండలం బుర్‌దేశ్‌పల్లిలో 88.3, పెగడపల్లి మండలంలో 87.3, మెట్‌పల్లి మండలంలో 85.5, బీమారం మండలం మన్నెగూడెంలో 82.3 మిల్లీ మీటర్లు నమోదైంది. గొల్లపల్లి మండలంలో 77.0, జగిత్యాల మండలంలో 75.3, కోరుట్ల మండలంలో 74.5, కథలాపూర్ మండలంలో 73.8, మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్‌లో 72.8, ఎండపల్లి మండలంలో 72.3, ధర్మపురి మండలం జైనాలో 69.8, రాయికల్ మండలంలో 69.0, బుగ్గారం మండలం సిరికొండలో 66.8, బీమారం మండలం గోవిందారంలో 63.8, సారంగాపూర్ మండలంలో 62.5, మల్లాపూర్ మండలంలో 60.3, మల్యాల మండలంలో 60.3, ఎండపెల్లి మండలం గుల్లకోటలో 60.0, మల్లాపూర్ మండలం రాఘవపేటలో 59.0, ఇబ్రహీపట్నం మండలం గోధూర్‌లో 56.8, కొడిమ్యాల మండలం తిర్మలాపూర్‌లో 55.3, పూడూర్‌లో 48.5, వెల్గటూర్ మండలంలో 47.3, బీర్‌పూర్ మండలం కొల్వాయిలో 45.5, కోరుట్ల మండలం అయిలాపూర్‌లో 23.8, మల్యాల మండలం మద్దుట్లలో 20.8, ఎండపెల్లి మండలం మారేడుపల్లిలో 10.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

కోరుట్ల: పట్టణంలోని ఝాన్సీరోడ్డులో మోకాలి లోతు నీటిలో నడుచుకుంటూ వెళ్తున్న స్థానికులు

కథలాపూర్: ఇప్పపెల్లి శివారులో రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తున్న వరద

పెగడపల్లి: మండల కేంద్రంలో లెవల్ కల్వర్టుపై నుంచి వెళ్తున్న వరద నీరు

మల్యాల: మల్యాల-పెగడపల్లి రహదారిపై నిలిచిన వరద నీరు

ధర్మపురి: ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నది

సారంగాపూర్: కమ్మునూర్ గోదావరి వద్ద పెరుగుతున్న వరద ప్రవాహం

ప్రతిభావంతుడికి సత్కారం

మల్యాల, సెప్టెంబర్ 1: ముత్యంపేట గ్రామానికి చెందిన సింగిరెడ్డి వంశీధర్‌రెడ్డి ఇటీవల ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈగా ఉద్యోగం సాధించాడు. కాగా, గ్రామానికి చెందిన గుడాటి రెడ్డి సంఘం సభ్యులు ఆదివారం సత్కరించారు. సంఘం సభ్యులు తిరుపతిరెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, స్వామిరెడ్డి, కమలాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, చుక్కారెడ్డి, బాపురెడ్డి, వినయ్‌రెడ్డి, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

వంశీధర్‌రెడ్డిని సత్కరిస్తున్న రెడ్డి సంఘం సభ్యులు

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

రాయికల్, సెప్టెంబర్ 1: ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ యాచమనేని మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్ సూచించారు. భూపతిపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు బొల్లె చిన్నయ్య ఆధ్వర్యంలో తొమ్మిదో తరగతి విద్యార్థుల సహకారంతో ఆదివారం 'పరిసరాల పరిశుభ్రత-మన ఊరు-మన బాధ్యత' కార్యక్రమం చేపట్టారు. గ్రామాల్లోని పలు వాడల్లో విద్యార్థులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, పాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సంకోజి మహేశ్, నూకల గంగాధర్, మోతె అంజయ్య, పీడీ రాజగోపాల్, గుర్రం నారాయణ, టీవీ గోపాల్, సుధాకర్ రావు, కార్యదర్శి హరికృష్ణ పాల్గొన్నారు.

చెత్తాచెదారం తొలగిస్తున్న విద్యార్థులు

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 1: రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని జీఎస్ గార్డెన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణస్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యేను పాలక మండలి సభ్యులు గజమాలతో సత్కరించారు. అంతకుముందు మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా పన్నాల అంజిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా పుల్లూరి వెంకటేశ్, 16 మంది సభ్యులు ప్రమాణం స్వీకారం చేయగా, చెన్నూరు ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు నూతన పాలక వర్గానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తిరుమల గంగాధర్, అన్నం అనిల్, ఎంబేరి నాగభూషణం, నయీమ్, సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత

ఎల్వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల/ జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 1: మండలంలోని హైదర్‌పల్లి గ్రామానికి చెందిన దారుకోట మల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా, చికిత్స కోసం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ రూ. 2.50 లక్షల ఎల్వోసీ మంజూరు చేయించారు. కాగా, ఆదివారం మల్లమ్మ కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఎల్వోసీ అందజేశారు. ఎల్వోసీ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు మల్లమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

భక్తుడు పోగొట్టుకున్న పర్సు అప్పగింత

రాజ్‌కుమార్‌కు పర్సు అప్పగిస్తున్న ఏఎస్ఐ శ్రీనివాస్

మల్యాల, సెప్టెంబర్ 1: కరీంనగర్ జిల్లా వల్లంపహాడ్ గ్రామానికి చెందిన గసకంటి రాజ్‌కుమార్ కొండగట్టు అంజన్నను దర్శించుకొని తిరిగి వెళ్తున్న క్రమంలో పర్సు పోగొట్టుకున్నాడు. విధులు నిర్వహిస్తున్న హోంగార్డు గణేశ్‌కు దొరకడంతో పోలీస్ ఔట్‌పోస్ట్‌లోని ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్‌కు అప్పగించారు. కొండగట్టులోని మైక్ సెట్ ద్వారా పర్సులో ఉన్న వివరాల ఆధారంగా అనౌన్స్‌మెంట్ చేయడంతో రాజ్‌కుమార్‌కు చెందినదిగా గుర్తించారు. పర్సులోని రూ. 2,940 నగదుతో పాటు విలువైన కార్డులను రాజ్‌కుమార్‌కు ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ అప్పగించారు.

రెడ్డి సంఘం అధ్యక్షుడిగా వెంకట్ రెడ్డి

గెలిచిన అభ్యర్థికి ఎన్నిక పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారులు

జగిత్యాల, సెప్టెంబర్ 1: పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జగిత్యాల రెడ్డి జన సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా కొప్పెర వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు మహిపాల్ రెడ్డి, ఎన్నం నర్సింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, రైతు సంఘం నాయకులు, డాక్టర్లు, టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా గుంటుక ప్రసాద్

గుంటుక ప్రసాద్

ప్రవీణ్ కుమార్

కోరుట్ల, సెప్టెంబర్ 1: పట్టణంలోని భక్త మార్కండేయ పద్మశాలీ సంఘ భవనంలో ఆదివారం పట్టణ పద్మశాలీ కులోన్నతి సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా గుంటుక ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా కటుకం వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా బండ్ల రవికుమార్, సహాయ కార్యదర్శిగా గోసికొండ కుమారస్వామి, కోశాధికారిగా అందె రాజకుమార్ ఎన్నికయ్యారు. అలాగే, పద్మశాలీ యువత అధ్యక్షుడిగా జక్కుల ప్రవీణ్ కుమార్, ఐదుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అందె శివప్రసాద్, బోగ శ్రీధర్ తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, సెప్టెంబర్ 1: మండలంలోని గోవిందారం పరిసర గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వనపర్తి దశరథం, కొండ సదాశివ్, బందెల మల్లేశం, నాయిని రవీందర్, బండపెల్లి గణేశ్, బిట్కు బుచ్చిరాజు, భూమలింగం, సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 1: వర్షాలు కురుస్తున్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సూచించారు. కుంటలు, వాగులు తెగిపోయే అవకాశం ఉన్నందున వాటి సమీపంలోని ప్రజలను అలర్ట్ చేసి ప్రమాదాలు జరుగకుండా ప్రజాప్రతినిధులు చూడాలని పేర్కొన్నారు. అత్యవసర పనులు ఉంటేనే బయటకు వెళ్లాలని సూచించారు.

అంబేద్కర్ యువసేన యూత్ కార్యవర్గం

రాయికల్, సెప్టెంబర్ 1: రాయికల్ అంబేద్కర్ యువసేన యూత్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మారంపెల్లి రాజేశ్, ఉపాధ్యక్షుడిగా లింగంపెల్లి వేణు, ప్రధానకార్యదర్శిగా పాలెపు నాగరాజు, కార్యదర్శిగా ప్రవీణ్, కోశాధికారిగా స్వామి ఎన్నికయ్యారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

కోరుట్ల, సెప్టెంబర్ 1: పట్టణంలోని వాసుదేవా దవాఖాన నూతన భవనాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో దవాఖాన నిర్వాహకులు డాక్టర్ పసునూరి మనోజ్‌కుమార్, విజయశ్రీ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ అనూప్‌రావు, స్వీతి, కౌన్సిలర్ ఆడెపు కమల-మధు, వైద్యులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

మారుతీనగర్, సెప్టెంబర్ 1: పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఐదు చేతుల పోచమ్మకు ఆదివారం ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వాసవి గార్డెన్‌లో సంఘ సభ్యులు సామూహిక వనభోజనాలు చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు లింబాద్రి, పట్టణాధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి రవి, లక్ష్మీనారాయణ, నవీన్, సురేశ్, లవ కుమార్, మహిళా మండలి అధ్యక్షురాలు పుల్లూరి మధుమిత, లక్ష్మి, ధనలక్ష్మి, పావని, పుల్లూరి నవీన్, కిరణ్ కుమార్, కార్యవర్గ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొ